# ఆకాశవాణి, ప్రాంతీయ వార్తా విభాగం

# విశాఖపట్నం కేంద్రం

# ప్రాంతీయ వార్తలు

తేదీ: 17-10-2024 సమయం : సాయంకాలం 6 గం. 10 ని.లు

## ముఖ్యాంశాలు

- రాష్ట్రంలో పెట్టుబడులకు అనుకూలమైన వాతావరణం ఉందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు.
- జాతీయ రహదారుల అనుసంధానంతో భీమవరం పట్టణానికి రహదారుల సమస్య తీరుతుందని కేంద్ర సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస్ వర్మ తెలిపారు.
- రామాయణ మహా కావ్యాన్ని మానవాళికి అందించిన వాల్మీకి జీవితాన్ని ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలని ఉపముఖ్యమంత్రి కె.పవన్ కళ్యాణ్ అన్నారు.
- డయేరియా బాధితులకు మెరుగైన వైద్యం అందిస్తున్నామని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ తెలిపారు.
- బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం రానున్న 6 గంటల్లో బలహీనపడుతుందని అమరావతిలోని భారత వాతావరణ కేంద్రం పేర్కొంది.

==============================

రాష్ట్రంలో పెట్టుబడులకు అనుకూలమైన వాతావరణం ఉందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ లో పెట్టుబడులు పెట్టేందుకు నూతన విధానాలతో ఆహ్వానిస్తున్నామని ఆయన వెల్లడించారు. వ్యాపార అనుకూల ప్రభుత్వం, ప్రతిభావంతులైన యువత, ఉత్తమ మౌలిక సదుపాయాలతో కూడిన కొత్త పాలసీలు వేగవంతమైన వ్యాపార నిర్వహణకు దోహదం చేస్తాయని, దీనితో పెట్టుబడిదారుల వ్యాపారం పెరగడమే కాకుండా రాష్ట్రం వృద్ధి చెందుతుందని ఆయన అన్నారు. దేశంలో అత్యుత్తమ వ్యాపార వాతారణ వ్యవస్థను నిర్మిస్తున్నామని, వ్యాపారానికి ప్రభుత్వం పూర్తి సహాయసహకారాలు అందిస్తుందని ఆయన ఈ రోజు సామాజిక మాధ్యమం వేదికగా ముఖ్యమంత్రి పేర్కొన్నారు.

==============================

జాతీయ రహదారుల అనుసంధానంతో భీమవరానికి రహదారుల సమస్య తీరుతుందని కేంద్ర ఉక్కు భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతి రాజు శ్రీనివాస్ వర్మ తెలిపారు. భీమవరంలో ఈరోజు పాత్రికేయులతో ఆయన  మాట్లాడుతూ... పశ్చిమగోదావరి జిల్లా కేంద్రం భీమవరం నుండి జాతీయ రహదారులను కలుపుతూ.. రోడ్ల అభివృద్ధి కోసం సీఆర్పీఎఫ్ నిధులు 100 కోట్ల రూపాయలు కేంద్ర ప్రభుత్వం కేటాయించిందని తెలిపారు. 214 జాతీయ రహదారికి అనుసంధానంగా భీమవరం - లోసరి వరకు 43 కోట్ల రూపాయలతో 4 లైన్ల రహదారి నిర్మాణం చేపడతున్నామన్నారు. భీమవరం - పిప్పర రోడ్ల మీదుగా తాడేపల్లిగూడెం జాతీయ రహదారిని కలుపుతూ 56 కోట్ల రూపాయలతో రహధారులను అభివృద్ధి చేస్తున్నాని మంత్రి వెల్లడిస్తూ...

(వాయిస్ 34 సెకన్లు)

==============================

మహర్షి ''వాల్మీకి'' జయంతి వేడుకలను రాష్ట్ర వ్యాప్తంగా ఈరోజు నిర్వహించారు. రామాయణ మహా కావ్యాన్ని మానవాళికి అందించిన వాల్మీకి జీవితాన్ని ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలని ఈ సందర్భంగా ఉపముఖ్యమంత్రి కె.పవన్ కళ్యాణ్ అన్నారు. ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం వాల్మీకి జయంతిని రాష్ట్ర పండుగగా నిర్వహిస్తోందని, హైందవ ధర్మాన్ని విశ్వసించే ప్రతి ఒక్కరూ రామాయణం చదివి అర్థం చేసుకోవాలని అన్నారు.

వాల్మీకి జయంతిని పురస్కరించుకొని అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఈరోజు “వాల్మీకి మహర్షి” చిత్రపటానికి జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్, జాయింట్ కలెక్టర్ డాక్టర్ అభిషేక్ గౌడ్, ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి వి. అభిషేక్, పూలమల్లలు వేసి నివాళులర్పించారు.

రామాయణాన్ని లోకానికి పరిచయం చేసిన ఆదికవి వాల్మీకి మహర్షి జీవితం ఆదర్శనీయమని, వారి అడుగుజాడల్లో ప్రతి ఒక్కరూ నడవాలని వైఎస్సార్ జిల్లా ఇన్‌ఛార్జి కలెక్టర్ అదితి సింగ్ పేర్కొన్నారు.

==============================

విజయనగరం జిల్లా గుర్ల గ్రామంలో అతిసారంతో బారినపడిన వారికి అత్యుత్తమ వైద్యసహాయం అందిస్తున్నామని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ అన్నారు. డయేరియా కేసులు నమోదు అవుతున్న గుర్ల గ్రామాన్ని మంత్రి ఈరోజు సందర్శించారు. డయేరియా ప్రబలిన సమాచారం అందిన వెంటనే గ్రామంలోనే వైద్యశిబిరం ఏర్పాటు చేసి బాధితులకు చికిత్స అందించడంతో పాటు జిల్లాలోని పలు ఆసుపత్రుల్లో చేర్పించి వారికి అందుతున్న వైద్యసహాయంపై పర్యవేక్షణ చేస్తున్నామని మంత్రి మాట్లాడుతూ....

(వాయిస్ 26 సెకన్లు)

==============================

దక్షిణ కోస్తాంధ్ర, ఉత్తర కోస్తా తమిళనాడు తీరాల మధ్య కేంద్రీకృతమైన అల్పపీడనం పశ్చిమ వాయవ్య దిశగా కదులుతూ.. రానున్న 6 గంటల్లో బలహీనపడి అల్పపీడనంగా మారే అవకాశముందని అమరావతిలోని భారత వాతావరణ కేంద్రం పేర్కొంది. మరోవైపు ఉత్తర అండమాన్ సముద్ర ప్రాంతంలో ఈనెల 20వ తేదీ నాటికి ఉపరితల ఆవర్తనం ఏర్పడే అవకాశముందని, దీని ప్రభావంతో అక్టోబరు 22 నాటికి మధ్య బంగాళాఖాతంలో మరో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. ఆ తర్వాత అది వాయువ్య దిశగా పయనించి మరింత బలపడే అవకాశం ఉందని వాతావరణం కేంద్రం వెల్లడించింది.

విరామం

==============================

బంగాళాఖాతంలోని వాయుగుండం ప్రభావంతో రాష్ట్రంలోని పలు జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. రాయలసీమ జిల్లాలతో పాటు ఉమ్మడి నెల్లూరు, ప్రకాశం, గుంటూరు, తూర్పుగోదావరి, విశాఖ జిల్లాల్లో పలు చోట్ల  ఈరోజు భారీ వర్షాలు

కురిసాయి. కాకినాడ జిల్లాలోని యు.కొత్తపల్లి మండలం ఉప్పాడ తీరంలో సముద్రం అల్లకల్లోలంగా మారింది. భారీగా రాకాసి అలలు ఎగసిపడుతున్నాయి. పలు చోట్ల ఈదురుగాలుల ప్రభావంతో చెట్లు, విద్యుత్ స్తంభాలు, ఇళ్లు నేల కూలాయి.

==============================

విశాఖ జిల్లాలో విజ్ఞాన పర్యటకాన్ని ప్రోత్సహించే లక్ష్యంతో విజ్ఞాన కేంద్రాలను విద్యార్థులకు చేరువ చేసేందుకు చర్యలు చేపడుతున్నామని కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ ప్రకటించారు. ఈ మేరకు పర్యాటక శాఖ అధికారులతో కలిసి కరపత్రాలు ఆయన ఈరోజు ఆవిష్కరించారు. నగర పరిధిలో ఉన్న మెరైన్ మ్యూజియం, సి.హారియర్, టీయు -142, మారిటైమ్ మ్యూజియం, జూ పార్కు, తీరప్రాంత పర్యావరణ వ్యవస్థలపై అవగాహన కల్పించే మడ అడవుల పరిశోధన కేంద్రం వంటి ప్రదేశాల్లో విద్యార్థులకు ప్రవేశరుసుములో రాయితి ఇస్తామని తెలిపారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కలశాలల విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకునేలా అధికారులు చర్యలు చేపట్టాని కలెక్టర్ ఆదేశించారు.

==============================

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన "ఉల్లాస్" కార్యక్రమ లక్ష్యాలను సాధించాలని పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ వయోజన విద్య నోడల్ అధికారిని ఆదేశించారు. ఈరోజు కలెక్టర్ కార్యాలయంలో ఉల్లాస్" కార్యక్రమంపై అధికారులతో నిర్వహించిన సమీక్షలో ఆయన మాట్లాడుతూ... జిల్లాలో 23 వేల మందిని అక్షరాస్యులుగా తీర్చిదిద్దడమే ఈ కార్యక్రమ లక్ష్యమన్నారు. ఇందుకోసం మండల, జిల్లా స్థాయిలో నోడల్ అధికారులని నియమించి, సంబంధిత శాఖల అధికారులతో సమన్వయం చేసుకోవాలని సూచించారు. నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దే వారికి ప్రత్యేక శిక్షణ ఇవ్వాలని అన్నారు. జిల్లాలో 53 శాతంగా ఉన్న అక్షరాస్యత, ఈ కార్యక్రమం ద్వారా మరింత పెరగాలని ఆయన ఆకాంక్షించారు.

==============================

కృష్ణ జిల్లా సహకార కేంద్ర బ్యాంకుకు ఎంతో ఘన చరిత్ర ఉందని రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. ఈరోజు కృష్ణా జిల్లాలోని మండల కేంద్రమైన మోపిదేవిలో 1.10 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించిన కృష్ణా జిల్లా సహకార కేంద్ర బ్యాంకు నూతన భవనాన్ని మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, స్వాతంత్ర్య సమరయోధులు భోగరాజు పట్టాభి సీతారామయ్య 1915వ సంవత్సరంలో రైతుల భాగస్వామ్యంతో కృష్ణ జిల్లా సహకార కేంద్ర బ్యాంకు ను ఏర్పాటు చేశారన్నారు. ఈ బ్యాంకుకు కృష్ణా, ఎన్టీఆర్, ఏలూరు జిల్లాలో 57 శాఖలు, 531 సొసైటీలు అనుసంధానమై ఉన్నాయని మంత్రి తెలిపారు.

==============================

గర్భిణీలు, 5 సంవత్సరాలలోపు పిల్లలు, కిషోర బాలికల్లో రక్తహీనత లేకుండా చూడాలని పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ సీడిపిఓలను ఆదేశించారు. మహిళా, శిశు సంక్షేమ శాఖ అధికారులు, సీడిపిఓలు, అంగన్వాడీ సూపర్ వైజర్లతో ఈరోజు కలెక్టర్ కార్యాలయంలో ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... రక్తహీనత నివారణ పట్ల ప్రత్యేక దృష్టి సారించి, అవసరమైన పౌష్టికాహారం అందించాలని సూచించారు. అలాగే అంగన్వాడీ కేంద్రాల్లోని పిల్లలకు సరైన పౌష్టికాహారం అందించడంతో పాటు, వయసుకు తగిన బరువు, ఎత్తు పెరిగేలా చూడాల్సిన బాధ్యత కూడా సంబంధిత సీడిపిఓలదేనని కలెక్టర్ స్పష్టం చేశారు.

==============================

బాలల సంరక్షణ కేంద్రాలు తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని శ్రీకాకుళం జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ఆదేశించారు. ఈరోజు కలెక్టర్ కార్యాలయలో బాలల రక్షిత గృహాల నిర్వహణపై ఆయన సంబంధిత అధికారులు స్వచ్ఛంద సంస్థలతో సమీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... జిల్లాలో 11 బాలల సంరక్షణ కేంద్రాలు రిజిస్ట్రేషన్

చేసుకోగా, 13 బాలల సంరక్షణ కేంద్రాలు రిజిస్ట్రేషన్ చేసుకోకుండా నిర్వహిస్తున్నారని తెలిపారు. అలాటి కేంద్రాలపై కేసు నమోదు చేస్తామన్నారు. అనుమతులు లేని బాలల సంరక్షణ కేంద్రాలను తక్షణమే మూసివేశేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. వసతీ గృహాలో ఖాళీలు ఉన్నాయని, రిజిస్ట్రేషన్ లేకుండా నడుపుతున్న బాలల సంరక్షణ కేంద్రాలలో ఉన్న బాలలను ప్రభుత్వ వసతీ గృహాలలో చేర్పించాలని, స్వచ్ఛంద సంస్థలు నిర్వహిస్తున్న బాలల సంరక్షణ కేంద్రాలు ప్రభుత్వ నిబంధనలు అనుసరించి రిజిస్ట్రేషన్ చేయించాలని కలెక్టర్ స్పష్టం చేశారు.

==============================

అల్లూరి సీతారామరాజు జిల్లా ఐ.టి.డి.ఏ పాడేరు పరిధిలో ఉన్న 11 ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాటశాలల్లో సీబీఎస్ఈ సిలబస్ బోధించటానికి గెస్ట్ టీచర్స్ కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని ఒక ప్రకటన విడుదల చేశారు.

==============================

==============================